కౌకుంట్లలో బొడ్రాయికి పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు పూజలు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 26: కౌకుంట్ల మండల కేంద్రంలో బొడ్రాయి, గ్రామ దేవతలైన పెద్దమ్మతల్లి, కట్ట మైసమ్మ, కర్రెమ్మతల్లి ద్వితీయ వార్షిక పూజలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో కలశాలలో పవిత్ర జలాలను తీసుకువచ్చి బొడ్రాయికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఈదమ్మ ఉత్సవాలు ప్రారంభం

మిడ్జిల్, మే 26 : మండల కేంద్రంలో గ్రామ దేవతల ఉత్సవాలను వైభంగా నిర్వహించారు. ఆదివారం ఈదమ్మ ఆలయం వద్ద వేదపండితులు ఛండీహోమం, గణపతిపూజ, గోపూజ, పుణ్యాహ వచనం, అఖండ దీపస్థాపన, మహా మంగళహారతి, మంత్ర పుష్పము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అల్వాల్‌రెడ్డి, ఎంపీటీసీ గౌస్, గ్రామపెద్దలు బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రదీప్‌రెడ్డి, శేఖర్, పర్వతాలు, హరిగౌడ్, జగన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పంచాయతీలను పట్టించుకోని సర్కారు

మక్తల్ టౌన్, మే 26: గ్రామపంచాయతీల్లో కనీస అవసరాలను కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాచ్‌వార్ ఎంపీటీసీ బలరాంరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేక గ్రామాల్లో కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ప్రజలకు ఏం జవాబు చెప్పాలో తెలియక ప్రజాప్రతినిధులు తలలు పట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి గ్రామపంచాయతీకి రూ.10వేల చొప్పున నిధులు విడుదల చేసిందని, ఆ నిధులు జిల్లా స్థాయి నుంచి నేటికీ పంచాయతీలకు అందలేదన్నారు. ఆ ఖర్చులను గ్రామపంచాయతీ ఖాతా నుంచి తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయం పేరిట ఆర్డర్ జారీ చేయడం శోచనీయమన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల సిబ్బందికి రెమ్యునరేషన్ నారాయణపేట జిల్లాలో చాలా తక్కువ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్, కోస్గి మండల పరిధిలో అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చారని ఎన్నికల సిబ్బందే చర్చించుకున్నారని అన్నారు. గ్రామపంచాయతీలకు నిధులను వెంటనే కేటాయించకపోతే ఉద్యమిస్తామన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్టులు ప్రదానం చేస్తున్న అధికారి అనిల్‌గౌడ్

కరాటే విద్యార్థులకు బెల్టులు అందజేత

మక్తల్ టౌన్, మే 26: కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కరాటేడు స్పోర్ట్స్ స్పారీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని ఏఆర్ మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నోడల్ ఆఫీసర్ జీహెచ్ఎం అనిల్‌గౌడ్, జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కోల వెంకటేశ్ హాజరై విద్యార్థులకు బెల్టులు అందజేశారు. విద్యార్థులు కరాటేలో శిక్షణ పొందడం వల్ల మానసికోల్లాసం, శారీరక దారుఢ్యంతోపాటు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. కరాటే క్లబ్ నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆధ్యా ఇనిస్టిట్యూట్ సభ్యురాలు హారతి, జయశ్రీ, కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేశ్, వైస్ ప్రెసిడెంట్ అంజన్న ప్రసాద్, టోర్నమెంట్ ఇన్‌చార్జ్ ఎండీ సలీం, కరాటే మాస్టర్లు అర్ఫత్, శేఖర్, ధరణితోపాటు విద్యార్థులు ఉన్నారు.

పార్టీ కార్యక్రమాల్లో చురుకైన వ్యక్తి

ఈశ్వర్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్ టౌన్, మే 26: భారత రాష్ట్ర సమితి మక్తల్ నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఈశ్వర్‌యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఇంటివద్ద పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో చురుగ్గా పనిచేస్తున్న ఈశ్వర్ యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, గాల్‌రెడ్డి, శంకర్, అన్వర్ హుస్సేన్, జయానంద్, నరసింహారెడ్డి, అశోక్ గౌడ్, బాలప్ప, రాఘవేందర్‌రెడ్డి, సాగర్, సాధిక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు కేసీఆర్ పెద్ద దిక్కు

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

పోల్కంపల్లిలో కార్యకర్త భార్యకు పార్టీ బీమా చెక్కును అందజేస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, మే 26 : పేద కుటుంబాలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆరే పెద్ద దిక్కు అని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దశరథం వ్యవసాయ పనులు చేస్తుండగా ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. అయితే వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా మంజూరైంది. ఆ చెక్కును ఆదివారం ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పోల్కంపల్లిలోని బాధితుల ఇంటికి వెళ్లి దశరథం భార్య లక్ష్మమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సృష్టికర్త కేసీఆర్ పేదల బాగు కోసం నిరంతరం కృషి చేశారన్నారు. అందులో ఒకటి రైతుబీమా పథకం అమలు చేయడమని, ఆ పథకం ద్వారా మంజూరైన రూ.5లక్షలను కూడా దశరథం కుటుంబానికి అందించామని చెప్పారు. ఇలాంటి మంచి పథకం ప్రారంభించినందుకు వారి కుటుంబ సభ్యుల తరపున కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనరసింహయాదవ్, బీఆర్ఎస్ నాయకులు శివరాములు, రవీందర్‌రెడ్డి, మధు, నర్సింహులుగౌడ్, ఆంజనేయులు, శ్రీనివాసులు, జమీర్ గ్రామ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఆల పరామర్శ

దేవరకద్ర రూరల్, మే 26: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలరాజు చిన్నాన్న ప్రభాకర్‌కు రెండురోజుల కిందట గుండె సంబంధిత ఆపరేషన్ చికిత్స చేసుకోవడంతో, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం బాధితుడిని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్ యాదవ్, ఉమ్మిగారి వెంకటేశ్, ఉస్కిల వెంకట్రాములు భాస్కర్‌రెడ్డి, దొబ్బలి ఆంజనేయులు, యుగేంధర్ రెడ్డి ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మరికల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1987-88 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు

నారాయణపేట, మే 26: పట్టణంలోని దయానంద్ విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో 1998-99వ పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. 25 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో పాఠశాలలో తాము చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలు, తీపి గుర్తులను స్మరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను స న్మానించారు. కార్యకమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు నాగమ్మ, హెచ్ఎం నారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అవుసలోనిపల్లిలో..

ఊట్కూర్, మే 26 : మండలంలోని అవుసలోని పల్లిలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకొని తరగతి గది జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాంప్రసాద్, గోవర్ధన్, హన్మంతు, నర్సింలు, రమేశ్, ఆనంద్‌కుమార్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

జాజాపూర్‌లో..

నారాయణపేట రూరల్, మే 26: నారాయణపేట మండలం జాజాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పదో తరగతి 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి మిత్రులను కలుసుకొని తీపి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. వారికి చదువుచెప్పిన గురువులను శాలువా, జ్ఞాపిక, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్ మే 26 : మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 1987-88 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమ ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులను కలుసుకుని ఘనంగా కీర్తించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.

అవుసలోనిపల్లి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

సమ్మేళనంలో పాల్గొన్న 1998-99 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు

ముందుకు సాగని రోడ్డు నిర్మాణ పనులు

బాలానగర్, మే 26 : బాలానగర్ మండలంలో మూడేండ్ల కిందట చేపట్టిన పెద్దాయపల్లి - వీరన్నపల్లి రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. జాతీయ రహదారిపై పెద్దాయపల్లి స్టేజీ నుంచి వీరన్నపల్లిపలి వరకు సుమారు 11కిలోమీటర్ల రహదారిని రెండు వరుసల రహదారిగా మార్చేందుకు అప్పట్లో జడ్చర్ల ఎమ్మెల్యేగా ఉన్న లక్ష్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పీఎంజీఎస్‌వై పథకంలో భాగంగా 11కిలో మీటర్ల రహదారిని డబుల్‌రోడ్డుగా మార్చేందుకు రూ.10.61కోట్లు నిధులతో రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. 29జూన్ 2021న మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు మన్నె శ్రీనివాసరెడ్డి, అప్పటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తయి నప్పటికీ ఈ మార్గంలో ప్రధానంగా బాలానగర్ సమీపంలోని ఏకలవ్య గురుకులం, గుండేడు శివారులోని ముద్దయ్య చెరువు వద్ద చేపట్టాల్సిన కల్వర్టుల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ రావడంతో కల్వర్టుల నిర్మాణ పనులు వాయిదా పడ్డాయి. దీంతో కల్వర్టులు నిర్మించాల్సిన ప్రాంతాల్లో రహదారి గుంతలమయమై అధ్వానంగా మారడంతో ఈ మార్గంలో ఉడిత్యాల, వీరన్నపల్లి, నేరళ్లపల్లి, నవాబ్‌పేట తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఈ ప్రాంతాల్లో రాత్రివేళల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు, గుత్తేదారులు స్పందించి పెద్దాయపల్లి - వీరన్నపల్లి గ్రామాల మధ్య చేపట్టిన రెండు రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ ప్రాంత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గిరిజన గురుకుల పాఠశాల సమీపంలో కల్వర్టు నిర్మించాల్సిన ప్రదేశం ఇదే..

గోల్డ్ మెడలిస్ట్‌కు ఘన సన్మానం

గణేశ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఊట్కూర్, మే26: మండలంలోని నిడుగుర్తి గ్రామానికి చెందిన గణేశ్ ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి పరుగు పందెం పోటీలో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించాడు. వచ్చే నెల 21న నేపాల్‌లో నిర్వహించే అంతర్జాతీయ 400 మీటర్ల పరుగు పందెం పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం అభించింది. ఈ సందర్భంగా ఆదివారం గణేశ్‌ను ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిషికుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, పెద్దనోళ్ల నర్సింహ, తిమ్మప్ప, నిజలింగం, మీస కిష్టప్ప పాల్గొన్నారు.

కాలం చెల్లిన వంతెనపై వాహనాలు

బాలానగర్‌లో దుందుభీ వాగుపై శిథిలమైన వంతెన

బాలానగర్, మే 26 : బాలానగర్ మండల కేంద్రంలోని జాతీ య రహదారిపై శిథిలమై.. కాలం చెల్లిన పురాతన వంతెనపై కార్లు.. ట్రాక్టర్లు తదితర వాహనాలు తిరుగుతున్నాయి. బ్రిటీష్ పాలకుల కాలంలో బాలానగర్ సమీపంలో జాతీయ రహదారిపై నిర్మించిన వంతెన కాలం చెల్లి శిథిలమై పోవడంతో సుమారు పాతికేండ్ల కింద ట కొత్త వంతెనను నిర్మించిన అధికారులు పాత వంతెనపై వాహనాల రాకపోకలను నిషేధించి మూసివేశారు. అనంతరం జాతీ య రహదారిని నాలుగు వరుసల రహదారి నిర్మించడంతో పురాతన వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. ఇటీవల బాలానగర్ దుందుభీ వాగు తీరంలో అయ్యప్పస్వామి ఆలయం నిర్మించడంతో ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని శిథిలమైన పాతవంతెనపై తిరిగి వాహనాల రాకపోకలను ప్రారంభించారు. ఈ మార్గంలో గుండేడు, నేరళ్లపల్లి, ఉడిత్యాల, చెన్నంగులగడ్డతండా, నవాబ్‌పేట తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు దూరం తగ్గుతుందని పెద్దాయపల్లి రహదారి మలుపువద్ద కాకుండా కాలం చెల్లి న వంతెనపై ప్రయాణం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాల పరిస్థితి ఎలా ఉన్నా.. కార్లు, ట్రాక్టర్లు తదితర వాహనాలు శిథిలమైన వంతెనపై ప్రయాణించడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం చోటుచేసుకోకముం దే జిల్లా ఉన్నతాధికారులు స్పం దించి కాలం చెల్లిన వంతెనపై వా హనాల రాకపోకలను కట్టడి చే యాల్సిన అవసరం ఉన్నది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.
NT-327835

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794



ఈదురు గాలులకు ఊట్కూర్ సమీపంలో నేల కొరిగిన చెట్లు

ఊట్కూర్‌లో గంటపాటు భారీ వర్షం

- నేలమట్టమైన చెట్లు, కరెంటు స్తంభాలు

ఊట్కూర్, మే 26: ఊట్కూర్ మండలకేంద్రం, పరిసర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులకు తోడు భారీగా వర్షం కురిసింది. గంటపాటు వాన కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షంతోపాటు ఈదురుగాలులు వీయడంతో పలుచోట్ల చెట్లు నేలమట్టం కాగా, కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

నేడు నెట్‌బాల్ జట్ల ఎంపిక

ధన్వాడ, మే 26: రాష్ట్ర నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు విక్రమ్ ఆదిత్య రెడ్డి ఆదేశానుసారం ఈనెల 30 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరిగే 7వ రాష్ట్రస్థాయి సీనియర్ నెట్‌బాల్ మహిళల పురుషుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు నారాయణపేట జిల్లా జట్టును ఈనెల 27న సోమవారం ఉదయం 9గంటలకు జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ ధన్వాడ క్రీడా ప్రాంగణంలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా నెట్‌బాల్ సంఘం ప్రతినిధులు డా.రామ్మోహన్ గౌడ్ అంజద్ అలీ తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొన్న వారు ఆధార్‌కార్డు జిరాక్స్, 4 పాస్‌ఫొటోలతో రావాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దేవరకద్ర రూరల్, మే 12: మండల పరిధిలోని వివిధ విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో సోమవారం రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి సత్యయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. మరికల్ ఉప విద్యుత్ కేంద్రంలోని 123కేవీలో అత్యవసర మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మండల పరిధిలోని దేవరకద్ర, గోపన్‌పల్లి, బస్వాయిపల్లి, నాగారం తదితర గ్రామాల పరిధిలోని గ్రామాల సబ్ స్టేషన్ పరిధిలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కార్యకర్త తండ్రి పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న కోట రాము

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), మే 26: చిన్నచింతకుంట మండలం ఫర్దీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మెట్ల సుధాకర్ తండ్రి మెట్ల యేసు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోట రాము ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

దోస్త్ ద్వారా డిగ్రీలో ప్రవేశాలు

నారాయణపేట, మే 26: డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం దోస్త్ ద్వారా తొలి విడుతలో ఈనెల 29 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని 30 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జిల్లా సహాయ కేంద్ర అడ్మిషన్స్ సమన్వయకర్త నారాయణ గౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియలో ఏవైనా సమస్యలు తలెత్తితే కళాశాలలోని సహాయ కేంద్రాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, మే 26: 2024-25 విద్యా సంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ పరిధిలోని నాన్ సీవోఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) విద్యాలయాల్లో జూనియర్ ఇంటర్మీడియట్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ దేవసేన ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బీపీసీ, ఎంఈసీ, సీఈసీ, వొకేషనల్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు tswreis.ac.in వెబ్‌సైట్‌లో రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మూసాపేట, మే 26: మండల కేంద్రంలోని రామస్వామి కొండపై అతిపురాతన శివాలయం పునర్నిర్మాణానికి మండలంలోని నిజాలాపూర్ గ్రామానికి ఎందిన జె.లక్ష్మమ్మ, రామచంద్రయ్య కుమారులు కృష్ణసాగర్, రమేశ్‌సాగర్, సురేశ్‌సాగర్ ఆదివారం రూ. 21,116లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అస్కని నరేందర్‌కు అందజేశారు.

దివ్యాంగులకు ఉచిత బస్సుపాసుల పంపిణీ

కృష్ణ, మే 26: మండలంలోని ముడుమాల గ్రామంలో ఆదివారం ఆ గ్రామానికి చెందిన దివ్యాంగులకు బీటీఎం సేవా ఫౌండేషన్ అధినేత బి. తిమ్మప్ప ఆధ్వర్యంలో ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశారు. గ్రామస్తుల సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, మాజీసర్పంచ్, ఎంపీటీసీ ఉన్నారు.

మహిళలకు ధ్రువపత్రాలు పంపిణీ

నవాబ్‌పేట, మే 26 : మండలకేంద్రంలో ఏకల్ ఫౌండేషన్ కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు ఆదివారం ధ్రువపత్రాలు అందజేశారు. ఫౌండేషన్ రాష్ట్ర ఇన్‌చార్జి వినయ్‌పాండే హాజరై శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగానే వినయ్‌పాండే మాట్లాడుతూ నిరుపేద మహిళలకు ఏకల్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజేందర్, చంద్రశేఖర్, రామకృష్ణ, అరుణ, రవి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బొలేరో బోల్తా : పలువురికి గాయాలు

నవాబ్‌పేట, మే 26 : బొలేరో బోల్తాపడి పలువురికి గాయాలైన ఘటన మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకున్నది. ప్రత్యక్షసాక్షులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాంసింగ్‌తండాకు చెందిన వ్యక్తులు బొలేరో వాహనంలో నందిగామ మైసమ్మ వద్దకు వెళ్తుండగా లింగంపల్లి సమీపంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో వాహనంలోని ప్రయాణికులకు గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన నవాబ్‌పేట మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, ఏకాంబరం తదితరులు క్షతగాత్రులను బయటకు తీసి చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

లింగంపల్లి శివారులో బోల్తాపడ్డ బొలేరో